# ఇండియన్ ఎకానమీ

## భారతదేశం - బ్రిటిష్ పాలనా ప్రభావం

**బ్రిటిషర్ల కాలంలో ఏర్పాటైన ప్రధాన పరిశ్రమలు**

| పరిశ్రమ | సంవత్సరం | స్థలం |
|---|---|---|
| కాగితం | 1812 | సీరంపూర్ |
| పత్తి | 1818 | కలకత్తా |
| జనుము | 1855 | రిష్రా (WB) |
| ఇనుము ఉక్కు | 1907 | జంషెడ్‌పూర్ |
| చక్కెర | 1900 | బీహార్ |
| సిమెంట్ | 1904 | మద్రాస్ |

**సహజ వనరులు**

★ సహజ వనరుల లభ్యత ఆర్థికాభివృద్ధిని నిర్ణయిస్తుందని అన్నది ఎవరు?

జ: ఆర్థర్ లూయిస్

★ ఆర్థికాభివృద్ధి ఆ ప్రాంత సహజ వనరులపై ఆధారపడుతుందని తెలిపింది ఎవరు?

జ: ఫిషర్

★ ఆర్థర్ లూయిస్ వాదనతో ఏకీభవించింది ఎవరు?

జ: బౌమల్

★ ఆర్థికాభివృద్ధిలో వనరుల లభ్యత ప్రధానాంశం కాదని తెలిపింది?

జ: హరడ్

★ సహజ వనరులకు ఉదాహరణ తెలపండి.

జ: భూమి, నీరు, మత్స్య సంపద, అడవులు, ఖనిజాలు, వాతావరణం, వర్షపాతం

★ సహజ వనరులకు మరొక పేరు?

జ: ప్రకృతి వనరులు

★ పునరుత్పన్నం అయ్యే వనరులు ఏవి?

జ: సూర్యరశ్మి, గాలి, నీరు, అడవులు, చేపలు

★ పునరుత్పన్నం కాని వనరులు ఏవి?

జ: బొగ్గు, చమురు, ఖనిజాలు

★ సహజ వనరుల్లో అధిక ప్రాధాన్యం ఉన్న అంశం ఏది?

జ: భూమి

**అడవులు**

★ మన దేశంలో మొదటి అటవీ విధానాన్ని బ్రిటిష్ కాలంలో ఏ సంవత్సరంలో రూపొందించారు?

జ: 1894

★ స్వాతంత్ర్యానంతరం మొదటి అటవీ తీర్మానాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

జ: 1952

★ మొదటి అటవీ తీర్మానం 1952 ను ఏ సంవత్సరంలో సవరించారు?

జ: 1988

★ అటవీ విధానం 1952 ప్రకారం దేశంలో ఎంతశాతం అడవులు ఉండాలి?

జ: 33%

★ సామాజిక అడవుల పెంపకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

జ: 1970

★ వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

జ: 1972

★ నేషనల్ వేస్ట్‌లాండ్ డెవలప్‌మెంట్ బోర్డును ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: 1985

★ జాతీయ అడవుల పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1999 ఆగస్టు

★ జాతీయ అటవీ పరిశోధనా సంస్థను ఎక్కడ ఏర్పాటు చేశారు?

జ: డెహ్రాడూన్

★ ప్రపంచ అటవీ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుతారు?

జ: మార్చి 21

★ ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ఎక్కడ ఉంది?

జ: డెహ్రాడూన్

★ పులుల సంరక్షణ పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

జ: 1973

★ సముద్ర తాబేళ్ల పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం?

జ: 1975

★ మొసళ్ల సంరక్షణ పథకం ఎప్పుడు ప్రారంభమైంది?

జ: 1975

★ ఏనుగుల సంరక్షణ పథకాన్ని (Operation Elephant) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

జ: 1990 – 91

★ అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఏవి?

జ: మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా

★ దేశంలో టేకు ఉత్పత్తులు లభించే రాష్ట్రాలు ఏవి?

జ: మధ్యప్రదేశ్/ చత్తీస్‌గఢ్

www.eenadupratibha.net
www.eenadupratibha.net

## నేలలు/ మృత్తికలు

★ భూమి ఉపరితలంపై అనేక ఖనిజ లవణాలతో కూడిన మట్టిపొరలను ఏమంటారు?

జ: నేలలు/ మృత్తికలు

★ మృత్తికల పుట్టుక గురించి అధ్యయనం చేసే శాస్త్రం ఏది?

జ: పెడాలజీ

★ మృత్తికల స్వభావం గురించి అధ్యయనం చేసే శాస్త్రం ఏది?

జ: లిథాలజీ

★ భారతదేశంలో ప్రధాన నేలలు ఏవి?

జ: 1) ఒండ్రు 2) నల్లరేగడి 3) ఎర్ర 4) లాటరైట్

★ నదీ నిక్షేపాల కారణంగా ఏర్పడే నేలలు ఏవి?

జ: ఒండ్రు

★ అత్యంత సారవంతమైన నేలలు ఏవి?

జ: ఒండ్రు

★ నలుపు రంగులో ఉండే నేలలు ఏవి?

జ: నల్లరేగడి నేలలు

★ నల్లరేగడి భూములు నల్లగా ఉండటానికి కారణం ఏది?

జ: మెగ్నీషియం ఆక్సైడ్

★ నల్లరేగడి నేలలకు మరో పేరు ఏది?

జ: రేగర్/ రేగడి నేలలు

★ 'తమను తాము దున్నుకునే నేలలు' అని వేటిని పిలుస్తారు?

జ: నల్లరేగడి

★ నల్లరేగడి నేలలు ఎక్కడ విస్తరించి ఉన్నాయి?

జ: మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ

★ పత్తి అధికంగా ఏ నేలల్లో పండుతుంది?

జ: నల్లరేగడి

★ ఎర్రనేలలు ఎరుపుగా ఉండటానికి కారణం ఏది?

జ: ఐరన్ ఆక్సైడ్

★ ఎర్రనేలలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయి?

జ: తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక

★ లాటరైట్ నేలలు ఎక్కడ విస్తరించి ఉన్నాయి?

జ: కర్ణాటక, కేరళ, అసోం

★ బెంగళూరు పెంకుల తయారీకి ఉపయోగపడే నేలలు ఏవి?

జ: లాటరైట్ నేలలు

**రచయిత: దాసరి రాజేందర్**